# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

బుధవారం | 14 మే 2025 | పేజీలు 8





# "వ్యాసా" పాఠశాలకు... ముడుపుల పర్మిషన్‌లు..?

**మేడ్చల్ జిలా విద్యాశాఖ అధికారుల కరెప్షన్‌కి ఇదో నిదర్శనం..**

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 13:

కార్పొరేట్ పాఠశాలలకు అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేస్తూ..! యాజమాన్యం నుండి భారీగా ముడుపులు దండుకుని, విద్యాశాఖ అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. మరోవైపు కనీసం అనుమతులు లేకుండానే కార్పొరేట్ విద్యాసంస్థ అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే..! లక్షలు దండుకుని సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ, పట్టించుకోని తప్పుడు అధికారుల తీరు మారడం లేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. పలు చెరువుల సర్‌ప్లస్ నీరు ఒక చెరువు నుండి మరో చెరువుకు నీరు ప్రవహించే కట్టుకాలువల ప్రాంతాన్ని..! హెచ్‌ఎండిఏ నిర్మాణాలను నిషేధించి, కన్జర్వేషన్ జోన్‌గా ప్రకటించిన స్థలంలో..! ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే..! కార్పొరేట్ విద్యాసంస్థ వ్యాసా పాఠశాల యాజమాన్యం అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే..! మున్సిపల్ అధికారులు ముడుపులు దండుకుని సైలెంట్‌గా ఉంటున్నారు..? ఇటు విద్యాశాఖ అధికారుల సహకారంతో బౌరంపేట్ వ్యాసా పాఠశాల నిర్వహణపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..





కన్జర్వేషన్ జోన్‌లో బౌరంపేట్ వ్యాసా పాఠశాల నిర్మాణాలు..

- దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్‌లో అక్రమ కట్టడాల్లో "వ్యాసా పాఠశాల"..
- 2022-23లో విధుల్లో ఉన్న ఎంఈఓ చేతివాటం పాఠశాలకి పర్మిషన్ లభ్యం..
- ప్రస్తుతం రిటైర్డ్ అయిన ఆ విద్యాధికారి నిర్వాకం చట్టవిరుద్ధంగా పర్మిషన్..
- జిల్లా విద్యాశాఖ అధికారి సైతం అవగాహనా రాహిత్యంతో పర్మిషన్ మంజూరు..
- కార్పోరేట్ విద్యాసంస్థకి ఏ అనుమతులు లేకపోయినా..ముడుపులతో రైట్ రైట్..
- నిర్మాణాలు నిషేధించిన కన్జర్వేషన్ జోన్‌లో మున్సిపల్ సహకారంతో అక్రమ కట్టడాలు..
- పాఠశాల నిర్వహణకు అక్రమంగా పర్మిషన్ జారీచేసిన మేడ్చల్ జిల్లా విద్యాశాఖ..
- లంచాలకు అలవాటు పడి విద్యార్థులను రిస్కులో పెడుతున్న రెండు శాఖలు..

-2లో

# సిబిల్ స్కోర్‌తో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధం లేదు




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్?ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్?పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్?లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు.

-3లో

# ఉగ్రవాదం కొనసాగితే పాక్ అంతుచూస్తాం

- ఆపరేషన్ సిందూర్‌తో లక్ష్మణరేఖ గీశాం
- ఇక ఉగ్రదాడులకు జవాబు పక్కాగా ఉంటుంది
- మన సైనిక స్థావరాలను ఏమీ చేయలేకపోయారు
- భారత్ శాంతికాముక దేశం
- ప్రజలపై దాడిచేస్తే ఎలా స్పందించాలో తెలుసు
- ధర్మస్థాపనకు ఆయుధం పట్టడం మన సంప్రదాయం
- ఆదంపుర్ ఎయిర్‌బేస్ నుంచి మోదీ స్పష్టీకరణ
- అక్కడికి ఆకస్మికంగా వచ్చిన ప్రధాని

-3లో





# "వ్యాసా" పాఠశాలకు.. ముడుపుల పర్మిషన్‌లు..?



గ్రీన్ బెల్ట్ ఏరియా, కన్జర్వేషన్ జోన్‌లో వ్యాసా పాఠశాల బస్సుల పార్కింగ్..



బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో అనుమతి లేని నారాయణ హైస్కూల్..



2024 డిసెంబర్ 17న వ్యాసా పాఠశాలపై దుండిగల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేస్తున్న స్థానికులు.. ఫైల్‌ఫోటో





**కొందరు అవినీతి అధికారులు, కార్పోరేట్ విద్యాసంస్థలకి బహిరంగంగానే సహకరిస్తున్నారని బౌరంపేట్ "వ్యాసా పాఠశాల"..! బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని బాస్కర్‌రెడ్డి రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో "నారాయణ హైస్కూల్" నిర్వహణతో తేటతెల్లం అయింది.. బౌరంపేట్ సర్వే నెం.524, 525, 567 కన్జర్వేషన్ జోన్‌లో "వ్యాసా పాఠశాల"కి మున్సిపల్ అండ్ విద్యాశాఖ అధికారులు సహకరించగా..! రెండు అక్రమ పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా..! అటు విద్యాశాఖ, ఇటు దుండిగల్ మున్సిపల్ అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారు.. నెలనెలా ప్రభుత్వం నుండి తీసుకుంటున్న జీతాలు ఒకశాతం మాత్రమే..! ఇలాంటి అక్రమ కట్టడాలు, తప్పుడు పాఠశాల పర్మిషన్‌లు మంజూరు చేసి, లక్షలకు అమ్ముడు పోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు సహకరించిన మున్సిపల్ అధికారులు బదిలీపై వెళ్ళారు..! పాఠశాల అనుమతులకు సహకరించిన మండల విద్యాధికారి ఆంజనేయులు పదవీవిరమణ పొందారు.. అప్పటి నుండి ఇప్పటి వరకు విధుల్లో కొనసాగుతున్న మేడ్చల్ జిల్లా విద్యాధికారి ఈ రెండు అక్రమ పాఠశాలలను రద్దుచేస్తారా..? మరికొన్ని ముడుపులు దండుకుని సహకారాన్ని కొనసాగిస్తారా వేచి చూడాలి..**

- **మొదటి పేజి తరువాయి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం.. లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ అలసత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పెడుతున్నారు.. దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ సర్వే నెంబర్ 524, 525, 567లోని కట్టుకాలువల పరివాహక ప్రాంతంలోని వ్యవసాయ భూములను "హెచ్ఎండిఏ" కన్జర్వేషన్ జోన్‌గా ప్రకటించింది.. అలాంటి స్థలాన్ని 2022లో పలుకుబడి ఉన్న "వ్యాసా పాఠశాల" యాజమాన్యం లీజుకు తీసుకుంది.. 2022లో "ల్యాండ్ యూజ్ ఇన్ఫర్మేషన్" కోసం "హెచ్ఎం డిఏ"కి దరఖాస్తు చేసుకు న్నారు.. హెచ్ఎం డిఏ నుండి 2022 మార్చి 5, 7 తేదీల్లో బౌరంపేట్ సర్వే నెం.524, 525, 567 నిర్మాణాలు నిషేధించిన కన్జర్వేషన్ జోన్‌గా పేర్కొంటూ.. సదరు భూమిలో వ్యవసాయం, లేదా మొక్కలు పెంచుకోవడానికి మాత్రమే వినియోగించాలని హెచ్ఎండిఏ "ల్యాండ్ యూస్ ఇన్ఫర్మేషన్"తో సూచించింది.. అయినప్పటికీ "వ్యాసా పాఠశాల" నిర్వాహకులు బరితెగించి వ్యవహరించారు.. సంబంధిత అధికార యంత్రాంగానికి ద డబ్బులు ఎరగా వేస్తే..! ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ప్రశ్నించేవారు ఉండరనే ధీమాతో "వ్యాసా పాఠశాల యాజమాన్యం" వ్యవహరించింది.. నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకున్న వ్యాసా పాఠశాల దరఖాస్తును సైతం హెచ్ఎండిఏ తిరస్కరించింది.. అయినప్పటికీ అప్పట్లో విధుల్లో ఉన్న ఎంఈఓ పర్మిషన్ ఎలా జారీచేశారో..జిల్లా డీఈఓ తేల్చాలి..

## మున్సిపల్‌కి ముడుపులిస్తే సరి..? అక్రమ కట్టడాలకు లైన్ క్లియర్..!

దుండిగల్ మున్సిపాలిటీ ఆవిర్భావం అక్రమార్కుల కోసమే అన్నట్టు తయారైంది.. బౌరంపేట్ వ్యాసా పాఠశాల యాజమాన్యం, నిర్మాణ అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తును హెచ్ఎండిఏ తిరస్కరించి నప్పటికీ..! కన్జర్వేషన్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టడం, దుండిగల్ మున్సిపల్ అధికారుల అవినీతికి అద్దం పడుతుంది.. మరోవైపు సంబంధిత "వ్యాసా పాఠశాల" యాజమాన్యం పలుకుబడి ఉపయోగించి, కన్జర్వేషన్ జోన్‌లో నిర్మించిన అక్రమ కట్టడాల్లోనే వ్యాసా స్కూల్ నిర్వహణకు అడ్డు లేకుండా, నేతలతో సిఫార్సులు, అధికారులు ముడుపులు పుచ్చుకుని.. బెల్లంకొట్టిన రాయిలా పడున్నారు.. హెచ్ఎండిఏ వైపునుండి కన్జర్వేషన్ జోన్‌గా సూచించడమే గాక, అనుమతులను కూడా తిరస్కరించింది.. వ్యాసా స్కూల్ నిర్మాణాల సహకారంలో, కేవలం దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్వాకమేనని స్పష్టమవుతుంది..!

## ఎంఈఓ ఆజనేయుని కటాక్ష్యంతో.. విద్యాశాఖ అనుమతికి మలుపు..

దుండిగల్ మున్సిపల్ అధికారులు కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ కట్టడాలకు సహకరించగా..! అప్పటి ఎంఈఓ ఆంజనేయులు సహకారం, "వ్యాసా పాఠశాల" అనుమతికి కీలకంగా మారిందని తెలుస్తుంది.. నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, మున్సిపల్ ఇంటి నెంబర్ లేకపోయినా, అప్పటి విద్యాధికారి ఆంజనేయులు ఏ విధంగా "వ్యాసా పాఠశాలకు" పర్మిషన్ మంజూరు చేయించారో సమాధానం చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.. మరోవైపు మున్సిపల్, విద్యాశాఖ అధికారుల చేతివాటం విద్యార్థులను రిస్కులో పెట్టింది.. వ్యవసాయానికి మాత్రమే వినియోగించాల్సిన కన్జర్వేషన్ జోన్‌లో "వ్యాసా పాఠశాలకు" అక్రమ నిర్మాణాలు చేపట్టడం విశేషం..! నేటికీ ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకపోవడం, సంబంధిత నిర్మాణాల్లో..! విద్యాశాఖ ఏ విధంగా పర్మిషన్ ఇచ్చిందో మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని సమాధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

